# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.30.04.2025.

## హత్య కేసులో నిందితులకు పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని భవానిపురం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ **462/2023** సెక్షన్ 302 IPC కేసులో నిండిదితులైన మహబూబ్ నగర్, మాచుపల్లి గ్రామానికి చెందిన దాసరి శివ మస్తాన్ @ ఫైటర్ (22 సం.) మరియు కృష్ణా జిల్లా మంటాడ గ్రామానికి చెందిన అన్నవరపు శివనాగరాజు (25 సం.) లపై నేరం ఋజువైనందున **ది.30.04.2025** వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ బి.అబ్రహాం గారు నేరంగాని నరహత్య (304 (1) IPC క్రింద నిందితులకు పది సంవత్సరాల కఠినకారాగార శిక్ష మరియు రూ.2000/- చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ఫిర్యాది తన కుటుంబంతో కలిసి భవానిపురం లేబర్ కాలనీలో నివసిస్తున్నట్లు, ఫిర్యాది భర్త ఆటో డ్రైవరు గా పనిచేస్తున్నట్లు, అతనికి గుర్రాలు అంటే చాలా మక్కువతో భవానిపురం చర్చ్ సెంటర్ సమీపంలోని గుర్రాల దొడ్డిలో అప్పుడప్పుడు వెళ్ళి వాటికి మేత పెట్టి కాసేపు అక్కడ గడిపి వస్తాడని అలాగే మధ్యం తాగే అలవాటు కూడా ఉందని ఈ క్రమంలో **ది 04.06.2023** తెధీన రాత్రి సమయంలో బయటకు వెళ్ళి వస్తాను అని చెప్పి వెళ్ళినట్లు రాత్రి 12 గంటల సమయంలో ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చిందని, మరుసటి రోజు ఉదయం ఫిర్యాది మేనమామ ఫోన్ చేసి హుస్సైన్ గుర్రాల

దొడ్డి దగ్గర గాయాలతో పడి ఉన్నడని చెప్పగా చికిత్స నిమిత్తం జి.జి.హెచ్. కు తరలించినట్లు, చికిత్స పొందుతూ **ది.06.06.2023** తెధీన మరణించినాడని ఇచ్చిన రిపోర్ట్ పై భవానిపురం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రసాద్ గారు క్రైం.నెంబర్ **462/2023** సెక్షన్ 174 Cr.P.C గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

దర్యాప్తులో బాగంగా సదరు సంఘటనపై దర్యాప్తు చేయగా భవానిపురం చర్చ్ సెంటర్ సమీపంలోని గుర్రాల దొడ్డిలో పని చేసే వ్యక్తులు (ముద్దాయిలు) మరియు హతుడైన హుస్సైన్ కలిసి మధ్యం సేవించినట్లు ఈ క్రమంలో హుస్సైన్ దగ్గర ఎక్కువ డబ్బులు ఉన్నాయని గమనించి అతనివద్ద డబ్బులు మరియు ఫోన్ ఎలాగైనా లాక్కోవాలని చేతులతో కొట్టి అతను కింద పడిపోగా అతని వద్ద ఉన్న డబ్బులను ఫోన్ లాక్కొని వెళ్ళిపోయినట్లు విచారణలో తేలడంతో కేసును హత్యకేసుగా మార్పు చేయడం జరిగింది. ఈ క్రమంలో **ది.15.06.2023** తేదిన నిందిదితులైన హైదరాబాదు మహబూబ్ నగర్ ఏరియాకు చెందిన దాసరి శివ మస్తాన్ @ ఫైటర్ (22 సం.) మరియు కృష్ణా జిల్లా మంటాడ గ్రామానికి చెందిన అన్నవరపు శివనాగరాజు (25 సం.) లు వి.ఆర్.ఓ.గారి వద్ద లొంగిపోగా వారిని పోలీసు వారు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. తదుపరి దర్యాప్తును అప్పటి ఇన్స్పెక్టర్లు అబ్దుల్ సలాం గారు ధర్యాప్తు పూర్తి చేయగా వి.కృష్ణ గారు చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందిదితులైన మహబూబ్ నగర్, మాచుపల్లి గ్రామానికి చెందిన దాసరి శివ మస్తాన్ @ ఫైటర్ (22 సం.) మరియు కృష్ణా జిల్లా మంటాడ గ్రామానికి చెందిన అన్నవరపు శివనాగరాజు (25 సం.) లపై అను అతనిపై నేరం ఋజువైనందున **ది.30.04.2025** వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్

సెషన్స్ జడ్జ్ శ్రీ బి.అబ్రహాం గారు నేరంగాని నరహత్య నరహత్య (304 (1) IPC క్రింద నిందితులకు పది సంవత్సరాల  కఠినకారాగార శిక్ష మరియు రూ.2000/- చొప్పున జరిమానా  విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. జేమ్స్ గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు,  ప్రస్తుత భవానిపురం ఇన్స్పెక్టర్ శ్రీ ఉమా మహేశ్వర రావు గారు మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 18 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★